


# ఆకలి కథ

బాగా డబ్బున్నవాళ్ళు బాగా బలమైన వాళ్ళని పిలిపించి ఆ ఊరిలో వున్న కొన్ని పాకలను క[illegible]లి నంత దూరం విసిరించేసినట్లు ఊరి దూరంగ అక్కడొకటి అక్కడొకటి పదో పన్నెండో పాకలు ఆ పాకలలో ఊరికి కాస దగ్గిరగా వున్న పాక ఎంకట సామిది.

వెంకటస్వామికి ఊరిమధ్య కాపుర ముండటానికి అర్హతలు చాలా తక్కువున్నాయి. చదువు. ఉద్యోగం. పలుకుబడి మూడూ లేనివాడతను. అతనికి లేని అర్హతల్లో అన్నిటికన్నా చివరిదీ. ముఖ్యమైందీ అతను డబ్బులేనివాడు కావటం. డబ్బుంటే చదువూ, ఉద్యోగం. పలుకుబడీ. ఇంకా అలాటివన్నీ వాటంతట అవే అతని దగ్గిరకొచ్చి వాలేవి

కూలిపోయేదో రాలిపోయేదో అక్కడ ఒక పాక వేసుకున్నాడు కాబట్టి గాని, లేకపోతే ఇన్నాళ్ళూ అతనూ కూతురూ ఎక్కడ తల దాచుకునేవారో అతనికే తెలియదు

ఇవాళ వరకు అతనికి అభిమానం. గౌరవంగా బతకాలనే తాపత్రయం, నీతి నియమాల పట్ల సదభిప్రాయం. ఇవన్నీ వున్నాయి కానీ ఇప్పుడు అతనికి అభిమానం కన్నా, అతను నమ్మిన నీతి నియ

మాల కన్నా మిన్నయైన ఆకలివుంది. అది చల్లార్చుకోవటానికి మార్గం మాత్రం అతని కనుచూపు మేరలో లేదు.

కేవలం అదితన ఒక్కడి ఆకలే అయితే వెంకటస్వామి పరువుకోసం ప్రాణాలనా వదిలేసుకుని ఆకలిని జయించి వుండేవాడేమో బహుశః. కానీ ఏడు రోజులు కేవలం మంచినీళ్ళు తాగి ఎలా వుండాలో తెలియని అతని కూతురు మాలక్ష్మి కిలుకూ పలుకూ లేకుండా సొమ్మసిల్లినటు పడుకుంది. వీలైనంత త్వరలో ఆమెకేదైనా పెట్టాలి.

చేయని నేరానికి వున్నపని పోగొట్టుకుని, కొత్త పనికోసం వెతికి వెతికి వేసారిపోయాడు వెంకటస్వామి. పోనీ ఎవరినన్నా అప్పడుగుదామన్నా, తనకు తెలిసున్న అందరూ తనలాగ, తనకన్నా నికృష్టంగా బతుకుతున్నవాళ్ళే ఎవర్నడగాలి?

ఉన్న ఒక్క ఆశనీ చంపుకోవట మిష్టంలేక అడగనే అడిగాడు దుర్గని వెంకటస్వామి ఇల్లు ఊరికి దగ్గరగా వున్న మొదటి పాకయితే దుర్గది ఊరికి దూరంగా వున్న మొదటి పాక. ఇద్దరి పాకల మధ్య రెండు ఫర్లాంగుల ఎడముంటుంది. పగలు పువ్వులు, రాత్రి ఒళ్ళు అమ్మి బతుకుతుంది దుర్గ. అందుకే మిగతా పాకలో వాళ్ళకి అప్పుడప్పుడు అప్పుకూడా ఇస్తోంటుంది.

కాని—

వెంకటస్వామికి మాత్రం ససేమిరా ఇవ్వనంది. అప్పు మరి! వెంకటస్వామి అప్పయితే చేయగలడు కానీ అప్పు తీరే మార్గమేది?

కాళ్ళావేళ్ళా పడ్డాడు వెంకటస్వామి. కసిరికొట్టి తలుపేసుకుంది దుర్గ.

"పోనీ ఇంత అన్నమేనా వుంటే పెట్టు" అడిగాడు వెంకటస్వామి సగం చచ్చిన స్వరంతో. తలుపేసుకున్న దుర్గకి ఆ మాటలు వినిపించాయో లేదో కాని, తలుపులు మాత్రం తెరవలేదు.

స్పృహ వచ్చినప్పుడల్లా మూలుగుతోంది మాలక్ష్మి "అమ్మా ఆకలి అంటూ. ఈతచాపమీద చిరిగిన బొంత కప్పుకుని మూలుగుతున్న మాలక్ష్మిని చూస్తూ వూరుకోలేకపోయాడు వెంకటస్వామి.

పరువు, మర్యాద, నీతి, నియమం వీట్ల గురించి తన అభిప్రాయాలు ఒక్కసారిగా చెరిపేసుకుని, బైటకు వచ్చి తలుపు లాంటి తడిక దగ్గిరగాలాగి పరుగు లాంటి నడకతో పట్నం కేసి నడిచాడు వెంకటస్వామి.

దొరికిన వాళ్ళలో బలమైన కూలీలను

"అబ్బబ్బ! మా అబ్బాయి చదువు ఒక సమస్యగా వుందే!"

హల్లో! హల్లో! దానికింత బాధ ఎందుకండీ. కోరుకొండ సైనిక స్కూలు. కేంద్ర పబ్లిక్ స్కూళ్ళ స్కాలర్‌షిప్ పరీక్షలు. డెహ్రాడన్ మిలిటరి కాలేజిలలో ఈః 1976 పరీక్షలలో మన రాష్ట్రంలో మొదటి స్థానం పొందు ఘనత శ్రీ విద్యా విహార్ దాలుదే! మీ బాబుని అక్కడే చేర్పించండి. జూన్ 1 నుండి తరగతులు ప్రారంభం.

| పరీక్ష | అప్లికేషను చేరే తేదీ | పరీక్షలు జరిగే తేదీలు | పుట్టిన తేది | చేరే తరగతి |
|---|---|---|---|---|
| 1. డెహ్రాడన్ మిలిటరి కాలేజి | 15_7_76 | 19 20_8_76 | 2-1-65 నుండి 1-1-66 లోగా | 7 వ త॥ |
| 2. పబ్లిక్ స్కూల్స్ : హైదరాబాదు ఋషి వాలి (చిత్తూరుజిల్లా) | 30_6_76 | (i) 76 జులై (ii) ఫైనల్ 20_9_76 | 2-10-64 నుండి 1-10-65 లోగా | 7 వ త॥ |
| 3. కోరుకొండ సైనిక స్కూలు | 24_1_77 | 19 20_2_77 | 2-7-66 నుండి 1-7-67 లోగా | 6 వ త॥ |
| 4. రాష్ట్ర పబ్లిక్ స్కూల్సు తాడికొండ, సర్వేల్లి, హిందూపూర్ | | జూన్ 76 ఆఖరులో | డి. ఇ. ఓ. చే ఎన్నికైనవారు | 8 వ త॥ 5 వ త॥ |

షరా :- 1 డెహ్రాడన్ పరీక్షలు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 2. పబ్లిక్ స్కూళ్లు. కోరుకొండ పరీక్షలు తెలుగులోగాని ఇంగ్లీషులోగాని వ్రాయవచ్చు. 3. డెహ్రాడన్, పబ్లిక్ స్కూళ్ళు పరీక్షలు రెండునూ ఈః 76 లోనే వ్రాయవచ్చు. 4. హరిజనులకు గిరిజనులకు. డిఫెన్సులో ఉద్యోగం చేసిన వారి బిడ్డలకు ప్రత్యేక రిజర్వేషన్లు గలవు 5. ఋషివాలీ పబ్లిక్ స్కూలులో మాత్రమే బాలికలకు కూడా ప్రవేశము గలదు.

14 సం॥ల అనుభవము గల్గి ఆంధ్రదేశము నలుమూలల నుండి. ఇతర రాష్ట్రములలో నివసించు ఆంధ్రుల బిడ్డలకు ఇన్ని ప్రత్యేక కోర్సులలో విద్యాసేవ చేస్తున్న ఏకైక సంస్థ శ్రీ విద్యా విహార్ నర్సరి నుండి 5వ తరగతి వరకు, మెట్రిక్ తరగతులు కూడా గలవు.

ప్రశాంత వాతావరణములో ఇంటిని మరపించు హాస్టలు వసతి

విశాలమైన ఆట స్థలము — చక్కని లైబ్రరీ.

స్థాపితం : 1962 ఫోన్ : 22084

శ్రీ విద్యా విహార్ లలితానందనగర్ రింగ్‌రోడ్, గుంటూరు-4

ఆదర్శ గురుకుల విద్యాలయం

ప్రిన్సిపాల్ : డైరెక్టర్ :

యం. వి. పూర్ణచంద్రరావు, B.A., B.T యం. వి. రామకృష్ణారావు

బస్సుస్టాండ్ నుండి విద్యావిహార్ మీదుగా వచ్చు సిటీబస్సులు : నెం. 9, 10, 14, 15, 22, 25, 26 (22 బస్సు రైల్వే స్టేషన్ మీదుగా వచ్చును).

# జోకాభిరామాయణం

ఒక పెద్ద వ్యాపార సంస్థ మేనేజర్ భార్య ప్రసవించడానికిగాను ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చింది.

మేనేజర్ కూడా మెటర్నిటీ వార్డుకు సమీపముగా వున్న వెయిటింగ్ రూమ్‌లో తనతో వచ్చిన ఉద్యోగస్థునితో కూర్చొని తమ కంపెనీ లావాదేవీలను గూర్చి మాట్లాడుకొంటున్నారు.

ఇంతలో నర్సు వచ్చి 'బాబు! పిల్లవాడు' అన్నది సహజ ధోరణిలో.

"ఇప్పుడు మన కంపెనీలో ఉద్యోగాలు ఖాళీ లేవని చెప్పు" అన్నాడు ఎప్పటి మాదిరిగానే మేనేజర్.

—రాధాకృష్ణ గద్వాల

★

యజమాని సేవకుడితో

.రే రంగా ఇవాలి పేప. ఏదిరా?

సేవకుడు . అదేనండి, విన్నట్నుంచి వెతుకుతున్నానండి.

★



అర్జంటు ఆఫీసరు ప్యూనుతో

"ఒరేయ్, పెన్సిలు ఏదిరా. అర్జంటు.

ప్యూను : అయ్యా తమ చెవిలోనే వుంది కదండీ

ఆఫీసరు : ఏ చెవిలో వుందిరా తొందరగా చెప్పు.

★

ఒక బస్సులో కూర్చున్న ఒకతను తన ప్రక్క పయాణీకుడితో నాకు చెవుడు కొంచం వుందండి కాని మాటలు బాగానే వినబడతాయి మరి మీరిందాకట్నుంచి ఏం మాటా డుతున్నారో నాకు బొత్తిగా వినబట్టం లేదండి.

ప్రక్కనున్నవాడు : అబ్బే నేను మాట్లాట్టం లేదండీ బఠానీలు తింటున్నానండి.

—కె. టి. ఎస్. నారాయణ. మునుసూరు

★

జంతుప్రదర్శనశాలలో ఒక స్త్రీ—

"ఈ జిరాఫీ మగదా. ఆడదా?" అని కాపలా వాణ్ణి అడిగింది.

"ఆ సంగతి ఇంకో జిరాఫీకి సంబంధించింది కాని మనకెందుకండీ?" అన్నాడు.

★

తండ్రి : నీ ప్రోగ్రెస్ రిపోర్ట్ నాకేమీ నచ్చలేదు.

కొడుకు : నాకూ నచ్చలేదు. ఆ సంగతే మాష్టారితో చెప్పి నీకు పంపవద్దన్నాను. ఆయన వినలేదు. నేనేం చెయ్యను?

★

స్కూలికి కొత్తగా అప్పాయింట్ అయిన లేడీ టీచర్ ఒక కుర్రవాడిని ఇలా ప్రశ్నించింది: బాబూ ఏదైనా ఒక ఆశ్చర్యార్థకమైన పదం చెప్పు అన్నది.

వెంటనే ఆ కుర్రవాడు లేచి "అబ్బ, మీరు ఎంత అంద విహీనంగా ఉన్నారు "అన్నాడు.

—పుట్టి శంకరరావు, లింగాపురం

★

ఒకడు (ధనవంతునితో) ఈ ఊళ్ళో అనాథాశ్రమం స్థాపించాము. దానికేమైనా ఇప్పించండి.

ధనవంతుడు : నాదగ్గర ముగ్గురు అనాధ బాలికలు ఉన్నారు. వాళ్ళని తీసుకెళ్ళండి.

—టి ఎమ్. ఎన్. రాయ్, గుడివాడ

★

ఒక అబ్బాయి సిగరెట్ కాలుస్తుండగా చూసింది ఆ అబ్బాయి పొరుగింటావిడ. గబగబా దగ్గరకు వెళ్ళి "ఏయ్! మీ అమ్మతో చెపుతానుండు అడ్డమైన వాళ్ళతో స్నేహం చేస్తూ సిగరెట్లు కాల్చడం నేర్చుకున్నావని."

అందుకా అబ్బాయి కోపంగా ఇలా సమాధానం చెప్పాడు "దారిలో అడ్డమైన వాళ్ళందరినీ పలకరించి కబుర్లు చెబుతున్నావని మీ ఆయనతో చెబుతానుండు."

★

క్లాసులో మిగిలిన ఒకే ఒక విద్యార్థితో ఇంగ్లీషు మాస్టారు ఇలా అన్నారు:

"శభాష్! పాఠం వినడానికి కనీసం నీకొక్కడికైనా శ్రద్ధ ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది."

అది కాదు మాస్టారూ! మీరు తీసుకొన్న ఇంగ్లీషు పుస్తకం నాది" అన్నాడా విద్యార్థి.

—ఎల్. యస్. ఎన్. శర్మ

పీరుకుని, వాళ్ళచేత గండ శిలలను సైతం ఎత్తించి అందంగా ఐశ్వర్యానికి చిహ్నంగా కట్టుకున్న మేడ అది ఆ మేడ గలాయన పేరు రామచంద్రుడు. రామచంద్రుడు పైసా పైసా కూడబెట్టి లక్షలార్జించాడు. వడ్డీలకు వడ్డీలు గుంజి డబ్బు సంపాదించాడు. అతని ప్రమేయం మీదనే అతని డబ్బు పెరిగింది.

అతని ప్రమేయం లేకుండా పెరిగిందేమిటంటే అతని బొజ్జ. బొజ్జతోపాటు ఊరిలో పలుకుబడీ పెరిగింది. పెరగందీ, ఒకింత తరిగిందీ ఏమిటంటే — అతని బుద్ధి.

ఈ మధ్య రామచంద్రుడు ఊరిలో ఉపన్యాసాలూ అవీ ఇస్తున్నాడు కూడా. ఆ ఉపన్యాసాలలో మధ్యతరగతి మనుషుల మీద, పేదలమీద ఎనలేని సానుభూతి ప్రకటిస్తున్నాడు. వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో నిలబడి కనీసం కౌన్సిలర్ అన్నా కావాలన్న ఆలోచన అతని అంతరాంతరాళాలలో లేకపోలేదు.

అయితే ప్రస్తుతం—

అతనేం చేస్తున్నాడంటే ఇనప్పెట్టెలో డబ్బునాలుగోసారి లెఖ్ఖపెట్టుకుని తృప్తిగా నిట్టూర్చటంలో మునిగి వున్నాడు.

టైము పన్నెండున్నరైంది.

ఇక —

ఎనిమిది గంటలకు భార్య తెచ్చిపెట్టిన అన్నం తిని, మేల్కొవటం మంచిదనుకున్నాడు రామచంద్రుడు. కానీ ఎందుకో అప్పుడే తినబుద్ధికాలేదు. ఇనప్పెట్టె దగ్గరగా స్టూల్ లాక్కుని, దానిమీద కంచం పెట్టుకుని, లైటార్పి, తాళాల గుత్తిలో వున్న రేడియమ్‌పీస్ వెలుగులో కంటికి ఇంపుగా, అందంగా, ముద్దొస్తున్నట్టుగా వున్న ఐరన్‌సేఫ్‌ని చూస్తూ కూచున్నాడు.

* * *

పేకాట ఆడి సంపాదించగా వచ్చిన డబ్బుని ఖరీదైన విస్కీలో వూరవేసి కట్టినట్టుగా, చెయ్‌వేస్తే ఎక్కడ జారిపోతుందో అనిపించేలా మలిచిన గోడలు, అంతకన్నా నున్నటి ఫ్లోరింగు, పైరెంటికీ తీసిపోని సీలింగు, ఎంతమూడ్ లేకుండా లోపలికి అడుగుపెట్టినా తాగి తీరాలనిపించే వాతావరణం, ఎక్కణ్ణించి వస్తుందో తెలియని అదోరకం సువాసన – అది కాస్మాపోలిటన్ క్లబ్.

ఉదయం పదకొండు గంటలనించి రాత్రి పన్నెండు గంటల వరకు అక్కడ ఏ డ్రింకు డ్రింకుతామంటే ఆ డ్రింకు సప్లై చేస్తారు. పేకాటల్లో ఏరకం ఆట

ఆడతామంటే ఆ ఆటకు మనుషుల్ని సిద్ధం చేస్తారు.

అయితే ఆ క్లబ్బులో ఈ రెండిటిలోనూ వుండవలసిన మరో సౌకర్యం మాత్రం లేదు.

వచ్చే ఉగాదినించీ ఆ సౌకర్యంకూడా వుంటుందని. అంతవరకూ సభ్యుల అసౌకర్యానికి చింతిస్తున్నామనీ లోపాయికారీగా క్లబ్ మేనేజరు ఇప్పుడే మనవి చేసుకున్నాడు.

"కానీ అంతవరకూ ఎలాగ?" గొణుక్కుంటున్నట్టుగా అడిగాడు గోపాల్.

"పద బ్రదర్. బెట ఎరేంజ్ చేసుకుందాం!" అన్నాడు మిత్రుడు

"వద్దు నన్ను టాక్సీలో నేను దింపమన్న చోట దింపేయండి. దట్సాల్!" అన్నాడు గోపాల్.

"టాక్సీ ఊరి పొలిమేరల్లో ఆగింది.


"ఇక్కడెందుకు బ్రదర్! హాయిగా మంచి హోటల్లో క్లాసమ్మాయి దగ్గరకే పోవచ్చుకదా!" అడిగాడు స్నేహితుడు గోపాల్ని.

"క్లాసమ్మాయా? క్లాసుక్లాసని అందరూ ఆ అమ్మాయిదగ్గరికే వెళుతున్నప్పుడు ఆ అమ్మాయి క్లాసెలా అవుతుంది? అయినా - లో క్లాసువాళ్ళిచ్చిన ఎంజాయిమెంటు హైక్లాసువాళ్ళేమిస్తారు బ్రదర్" అంటూ టాక్సీ దిగి రెండడుగులేశాడు గోపాల్.

టాక్సీ ఊరివైపు పారిపోయింతర్వాత కాని చూసుకోలేదు గోపాల్, తను తాగిన మైకంలో పొరపాటున ఆ చివర దిగటానికి బదులు ఈ చివర దిగిపోయాడని. దుర్గ ఇంటికి పోవాలంటే రెండు ఫర్లాంగులు నడవాలి. ఈ స్థితిలో అంతదూరం నడవట మంటే మాటలు కాదు.

"పోనీ ఓ పని చేస్తే!" అనుకుంటూ తనకు సమీపంలో వున్న గుడిసె తలుపు గెంటాడు గోపాల్.

*　　*　　*




అంత ఆకలిలోనూ కూతురికేదైనా పెట్టాలనే ఆశతో, తెచ్చి పెట్టుకున్న ధైర్యంతో గోడదూకి గొట్టం సాయంతో పైకిపాకి బాల్కనిలోనికి ప్రవేశించి, గది తలుపులు మెల్లగా నెట్టాడు.

ఆశ్చర్యం!

అవి గడియవేసిలేవు. దగ్గరగా వేసి వున్నాయంతే! అది అలా వుండటం తన అదృష్టమనిపించింది వెంకటస్వామికి.

వెదికి లైటు వెయ్యొచ్చుకాని. వెయ్యటం మంచిది కాదనిపించింది వెంకటస్వామికి. చుట్టూ కలయజూశాడు—

మెరుస్తున్న రేడియమ్ పీస్ కనిపించింది. అక్కడికి కదిలాడు వెంకటస్వామి.

ఏదో అలికిడి అయ్యేసరికి భయం భయంగా చూశాడు రామచంద్రుడు భార్య అన్నం తీసుకొచ్చి వెళ్ళాక. తలుపు గడియ వేయనందుకు తనను తాను తిట్టుకున్నాడు. ఏమైతే అయిందని ధైర్యంగా ఊపిరి బిగపట్టుకుని కూచున్నాడు.


వెంకటస్వామి కదిలివస్తూ, రేడియమ్ పీస్‌నే చూస్తూ బల్ల తన్నేశాడు. దానిమీద వున్న కంచం క్రిందపడిపోయింది. క్రింద పడిన వస్తువుని తీద్దామని వంగి కూచున్నాడు వెంకటస్వామి. కూచున్న వెంకటస్వామిని మరి లేవనీయకుండా అదిమిపట్టుకుని, "దొంగ దొంగ!" అంటూ గట్టిగా అరిచేశాడు రామచంద్రుడు.

*　　*　　*

లోపలికెళ్ళాక తడిక దగ్గరకు లాక్కున్నాడు గోపాల. లోపలికెళ్ళాక తన అంచనా తప్పుకాదనిపించింది గోపాల్‌కి.

ఓ వైపు చాపమీద దొంత కప్పుకుని పడుకుని వుందొక అమ్మాయి. మోకాలికి కొద్దిగా పైన ఆ అమ్మాయి శరీరం బొంత చిరుగులోంచి కనిపిస్తోంది. ఉత్సాహం ఎక్కువైంది గోపాల్‌కి.

ఎవరైనా వున్నారేమోనని గుడిసెంతా కలయజూశాడు గోపాల్. గుడిసెలో ఒక మూలో తప్ప మరెక్కడా మనుషుల్లేరు.



ఆ ఫొటోకేసి తదేకంగా చూశాడుగోపాల్.

ఆ ఫొటోలో ఈతచాపమీద పడుకున్న అమ్మాయి, మరో నడివయస్కుడు ఉన్నారు. ఆ నడివయస్కుడు ఆమె తండ్రి అయివుంటాడనుకున్నాడు గోపాల్.

ఎందుకో అదోలాంటి భయం వేసిందతనికి. అందుకే వెళ్ళి ఫొటోని తీసేసి కనపడకుండా పడేశాడు. అలా చేశాక, అతనికి మళ్ళీ ధైర్యం వచ్చింది.

ఆ అమ్మాయి దగ్గిరగా నించుని ఆమె కప్పుకున్న చిరుగుల దొంతలాగిపడేశాడు. అలాచేయగానే ఒక్కసారిగా బుర్ర దిమ్మెక్కిపోయిందతనికి —

ఆమె వంటిమీద బట్టల్లేవు. ఆమె కట్టుకోవటానికి బట్టల్లేక చిరిగిపోయిందో చివికిపోయిందో ఆ దొంతతో తన మానాన్ని కప్పుకుందన్న సంగతి మైకంలో వున్నగోపాల్ గ్రహించలేకపోయాడు.

ఆమె నీరసంగా కళ్ళుతెరచి గోపాల్‌ను చూసింది.

ఆమె ఎక్కడ అరచి గోల చేస్తుందో నని మీద పడబోయాడు గోపాల్. ఆమె అరవలేదు, కరవలేదు. కాపోయినా అరవటానికి ఆమెకి ఓపికెక్కడుంది?

ఆమెకి అతను తన శీలాన్ని హరించటానికి వచ్చిన రాక్షసుడిలా కనిపించలేదు. తన ఆకలిని పోగొట్టటానికి వచ్చిన దేవుడిలా కనిపించాడు.

"ఆగండి!" మెల్లగా అంటూ, చేత్తో ఆగమన్నట్టుగా సైగ చేసింది. ఏమిటన్నట్టుగా చూశాడు గోపాల్.

నాలికతో పెదాలూ రెండూ ఒకసారి తడుపుకుని అందామె "ముందు నాకేదైనా తింటానికి పెట్టండి. ఆపైన మీ ఇష్టం."

అంత మైకంలోనూ షాక్ తిన్నాడు గోపాల్. అయినా వెంటనే తేరుకుని, "ఇదుగో ఈ డబ్బు తీసుకో" అన్నాడు.

"డబ్బు నేనేం చేసుకోను?"

"తిండి నేనెక్కణ్ణించి తేను?"

"....... ..................."

"పోనీ ఇది తీసుకో!" అంటూ జేబులోంచి బాటిల్ తీసి, ఆమె పక్కగా కూచుని నోట్లో పోశాడు కొంచెం. కొంచెం. ముందు కొద్దిగా అసహ్యించుకున్నా ఆ తర్వాత విస్కీనే ఆబగా తాగసాగిందామె. మరికొంచెం ఆమె నోట్లోపోసి, మిగిలింది తన నోటో పోసుకుని బాటిల్ విసిరేసి. విస్కీతో తడిసిన ఆమె పెదాలను తన పెదాలతో అందుకున్నాడు గోపాల్. అప్పుడు అతను శవంతోనైనా సరే భోగించే స్థితిలో వున్నాడు మరి!

* * *

ఇంటికెళ్ళిన గోపాల్‌కి తెలిసింది తమ యింటో దొంగపడ్డాడని, ఆ దొంగని అతి చాకచక్యంతో తన తండ్రి పట్టుకుని పోలీసులకి వప్పజెప్పాడని.

సాయంత్రం నీట్‌గా డెస్ చేసుకుని, ఏదో పనిమీద వెడుతూ పోలీస్టేషన్లో వున్న దొంగని చూడాలనిపించి స్టేషన్ కెళ్ళాడు గోపాల్.

ఇన్స్పెక్టర్ దగ్గర కూచుని కాసేపు మాట్లాడిన తర్వాత దొంగని చూపించమని గోపాల్ అడగకుండానే అడిగాడు ఇన్స్పెక్టర్ "నిన్న రాత్రి మీ యింట్లో దొంగతనానికొచ్చిన వాణ్ణి చూస్తారా?" అంటూ.

తలూపాడు గోపాల్.

తీసికెళ్ళి చూపించాడు ఇన్స్పెక్టర్.

ఇన్స్పెక్టర్ చూపించిన మనిషిని చూశాక. కాసేపు మతిపోయినట్టయింది గోపాల్‌కి.

అతనెవరో కాదు —

నిన్న రాత్రి తను ఊరి చివర ఇంట్లో చూసిన ఫొటోలో వున్న మనిషే అతను. అంటే, అతని కూతుర్నే తను...........

ఆతర్వాత ఏమీ ఆలోచించలేకపోయాడు గోపాల్. అప్రయత్నంగా నిన్న రాత్రి ఆ అమ్మాయి మాటలు గుర్తొచ్చి మనసంతా అదోలా అయిపోయిందతనికి.

మందు కొట్టకుండావుంటే గోపాల్ మనిషిలాగే ఆలోచించగలడు. అందుకే ఆలోచించాడు—

'వాళ్ళిద్దరికీ ఎన్నాళ్ళ నించీ తిండి లేదో! అతని ఆకలి, కూతురి ఆకలి పోగొట్టుకోవటానికి అతను దొంగతనానికొచ్చాడు. వాళ్ళది తింటానికి ఏమీ లేని ఆకలి. లక్షలు సంపాదించిన తన తండ్రికి డబ్బాకలి. ఎంత సంపాదించినా, ఇంకా ఇంకా సంపాదించాలనే వెర్రి ఆకలి. మరి తనకో?

ఎంత తాగినా మరీ మరీ తాగాలనిపించే మందాకలీ, కొత్త కొత్త అమ్మాయిలను ఇంకా ఇంకా చేపట్టాలనుకునే ఆడాకలి!

అతను తన ఇంటికి వచ్చి ఏమీ దోచుకోకుండానే పట్టుబడితే, తను అతనింటికి వెళ్ళి అతని కూతురి సర్వస్వాన్ని దోచుకుని కూడా పట్టుబడలేదు' — ఇలా ఆలోచించాక, అదోలా నిట్టూర్చాడు గోపాల్. ఆ నిట్టూర్పులో అన్యాయంగా బలైపోతున్న వారిపట్ల చచ్చినంత సానుభూతి వుంది. అంతకన్నా ఎక్కువ జాలి వుంది.

అయితే —

ఆ దొంగది నిజమైన ఆకలి. ఒళ్ళు కొవ్వెక్కి తను చేసినపనికి ఆ దొంగకన్నా తనకే ఎక్కువ శిక్ష పడాలి – అని పోలీసుల ముందు. సంఘం ముందు చెప్పటానికి మాత్రం అతనేమీ ప్రయత్నం చేయకుండానే ఇంటికి వెళ్ళిపోయాడు. ★


## శ్రీ రామకృష్ణ విజ్ఞాన పదావళి (రిజిష్టర్డు)

అన్నవరపులంక(పోస్టు) అనంతవరము-522301. తెనాలి(తాలూకా)గుంటూరు(జిల్లా)ఎ.పి.


స్పెషల్ పజిల్ నెం. 6. రు. **16,000**లు గెలుపొందండి.

ముగింపు: 2–7–76 కీ సొల్యూషన్ : 9–7–76 **జ్యోతి డైలిలో.**

1 కూపను రు. 1-00; 5 కూపన్లు రు. 3-00లు; 10 కూపన్లు రు. 5-00; 100 కూపన్లు రు. 50-00లు. 26–6–76 లోపు ముందుగా అందిన ఎక్కువ కూపన్లకు రు. 500లు; రు. 200లు; రు. 100లు; రు. 40లు; రు. 20లు; కన్సొలేషన్ (రైటు కాకపోయినా) బహుమతులు పంచబడును.


ఆల్ కరెక్టుకు రు. 15,000 లు బహుమతి ఇవ్వబడును.

20 నమూనా




నిబంధనలు : 1) 2 నుంచి 10 వరకు గల అంకెలు నాలుగు మూలలు ఎటు కూడినా 24 రావలయును. 2) తెల్ల కాగితముపై ఒకరు ఎన్ని కూపన్లు అయినా పంపవచ్చును. 3) తమ కూపన్లతో మనియార్డరు కట్టిన M. O. రశీదు పంపవలయును. M. O. రశీదు లేనివి. ముగింపు 1 నుంచి 9 తరువాత వచ్చు కూపన్లు చెల్లవు. 4) రిజిస్ట్రారు 2 నుండి 10 సులో సీలు చెయబడిన కీసొల్యూషన్‌లోని ప్రతి గడిలోనికి సరిపోని అంకె ఒక తప్పుగా లెక్కించబడును. 5) ఒకరి కంటె ఎక్కువమంది విజేతలున్న బహుమతి సొమ్ము సమముగా పంచబడును 6) తమ కూపన్లతో తమ అడ్రసు వ్రాసిన 25 పైసల కవరు పంపిన వారికి నెం. 6 విజేతల లిస్టు పంపబడును.

కూపను



N. B : మా అడ్రసు కొందరు సరిగా వ్రాయనందున M.O.లు తిరిగి వెళ్లచున్నవి.